


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

నిజామాబాద్

సోమవారం 11 మార్చి 2024 | పేజీలు 8


# పెద్దన్న ఎటువైపు..?

## లొడెత్తుకుంటున్న రమణ

## ఆ ఎమ్మెల్యే ఏం చేస్తారో మరి

## ప్రభుత్వ చొరవతో చిక్కుముడి వీడేనా?

## మలుపులు తిరుగుతున్న భూ భాగోతం

## ఆందోళనలో రియల్ బాధితులు

(నిజామాబాద్ ప్రతినిధి- ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్): ఆయన ఓ పచ్చింకు ఉద్యోగ సంఘం నేత. దానికి తోడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, అధికార పార్టీ ప్రజాప్రతినిధుల వద్ద






చేయి తిరిగిన అధికారి. అన్నిటికీ మించి రియల్ వ్యాపార సామ్రాజ్యానికి రెవెన్యూ సలహాదారులు. ఏ భూమిని ఎలా మార్చాలి, ఏ పత్రాల తతంగాన్ని ఎంత వరకు నడపడంలో అందే వేసిన చేయి. ఆయన ఫోన్ చేస్తే చాలు కలెక్టరేట్ లో ఏ ఫైల్ అయిన చకచకా పరుగులు పెట్టాల్సిందే. చివరకు కలెక్టర్ ను అయిన బురాడి కొట్టించి ఫైల్ కథను నడిపిస్తారు. ఇంతకు ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా... అదేనండి కొద్ది రోజులుగా నానుతున్న డెవలపర్, ఫైనాన్సియర్స్ పంచాయతీలో బాధితుల వ్యవహారంలో సదరు ఉద్యోగ సంఘం నేత వెలు పెట్టారు. బాధితులకు ఎగనామం పేట్టి అధికార పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ను ప్రసన్నం చేసి

మిగతా4లో..

# రాజకీయ లబ్ధి కోసమే ఎం పి అరవింద్ బంజారుల పై కపట ప్రేమ

## బి జే పి బంజారులకు చేసింది శూన్యం

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి ధ్వజం



నిజామాబాద్, ప్రజా జ్యోతి , పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి స్వార్థ రాజకీయాలకు తెరలేపుతున్నారని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి విమర్శించారు. ఆదివారం రోజున కాంగ్రెస్ భవన్ నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల డిక్లరేషన్ లో

మిగతా4లో..

# నా నియ్యతే.. నా మేనిఫేస్టో..



## మోడీ వెంటే ప్రజలు

## నా గెలుపు ఖరారు

## రెండో స్థానం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పోటీ

## ఎన్నికలకు వారం ముందు మేనిఫేస్టో

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది అవినీతి పాలన

## అవినీతి లేని రాష్ట్రం కోసం బిజెపి ప్రయత్నం

## "ప్రజాజ్యోతి"తో ఎంపి అరవింద్ మాట ముచ్చట

INTERVIEW

నిజామాబాద్ లోక్‌సభ సభ్యులుగా బిజెపి నుంచి పోటీ చేసేందుకు ధర్మపురి అరవింద్‌కు మరోసారి పార్టీ అవకాశం ఇచ్చింది. అనుహ్యంగా 2017లో రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ తనద్కైన శ్కైలిలో రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఎదుగుతూ వచ్చారు. మొదటిసారి ఎంపిగా గెలిచిన తర్వాత నిజామాబాద్ నగర పాలక సంస్థలో పట్టు సాధించారు. మరోవైపు తనకు అనుకూలంగా ఉన్న ఆరుగురికి శాసన సభ టికెట్లు ఇప్పించుకొని ఇద్దరిని గెలిపించుకున్నారు. దీంతో జిల్లాలో మరింత బలం పెంచుకున్నారు. బిజెపి మొదటి జాబితాలోనే ధర్మపురి అరవింద్‌కు స్థానం కల్పించడంతో బిజెపి శ్రేణులు అనందం వ్యక్తం చేస్తున్నారు. విలక్షణమైన తీరు, అనర్గలంగా మాట్లాడే విధానం, ప్రత్యర్థులపై భిన్నంగా విరుకుపడే స్వభావం వెరసీ సోషల్ మీడియాలో సైతం నిత్యం ట్రోల్‌లో ఉండటం గమనార్హం. రెండోసారి బిజెపి నిజామాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా ఇప్పటికే ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన ధర్మపురి అరవింద్‌తో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా "ప్రజాజ్యోతి ప్రతినిధి" ఎడ్ల సంజీవ్ మాట ముచ్చట... సిట్టింగ్ ఎంపి, రెండోసారి ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచిన అరవింద్ మాటల్లోనే...

మిగతా2లో..

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి -ఎడ్ల సంజీవ్)



ప్రజాజ్యోతి ప్రతినిధి (ప్ర.ప్ర) : పార్టీ టికెట్ ఖరారు చేసింది. రెండోసారి ఎంపిగా బరిలో ఉంటున్నారు. ఈసారి నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు మీరు ఏం చెప్పాలని అనుకుంటున్నారు.? మీ వ్యక్తిగత మ్యానిఫేస్టో ఏమిటీ.?

**ధర్మపురి అరవింద్ :** బిజెపి పార్టీ పని చేసే వారికి మాత్రమే టికెట్లు ఇస్తుంది. నేను మోదీ నాయకత్వంలో వారి సూచనల మేరకు, పార్లమెంట్ ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తున్నాను. కాబట్టి నాకు పార్టీ టికెట్ ఇచ్చింది. ఈ టికెట్ తీసుకోవడంతో నాకు రెండింతల బాధ్యత పెరిగింది. ఇక నా వ్యక్తిగత మ్యానిఫేస్టో అంటూ ఏమి లేదు. నా



నియ్యతే నా మేనిఫేస్టో. నియ్యతు ఉంటే ఏ మ్యానిఫేస్టో అవసరం లేదని అంటాను. లేదా మళ్లీ బాండ్ పేపర్ రాయమంటారా.?

**ప్ర. ప్ర. :** ఈ ఎన్నికల్లో మీ గెలుపు సంకేతాలు ఎలా ఉన్నాయి.? పోటీ ఏ పార్టీతో ఉంటుంది.?

**ధర్మపురి అరవింద్ :** నా గెలుపు ఎప్పుడో ఖరారు అయింది. ప్రజలు మా వెంటే ఉన్నారు. రెండో స్థానం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పోటీ

# నా నియ్యతే... నా మేనిఫేస్టో...

(మొదటిపేజీ తరువాయి..)

పడుతున్నాయి.రెండో స్థానంలో ఎవరు ఉంటారో వారే నిర్ణయించుకుంటారు. నేను చేసే అభివృద్ధి పనులతో పాటు మోదీ చర్మిషానే మమ్మల్ని గెలిపిస్తుంది. దేశమే కాదు ప్రపంచమంతా మోదీ పాలనను గమనిస్తుంది. నేను మోదీ సైనికుడినే.

**ప్ర.ప్ర. :**

గత ఎన్నికల్లో మొదటిసారిగా చెరుకు రైతుల సమస్యలు, షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేసారు. పరిస్థితి ఇప్పటీకే అంతే ఉంది.?



**ధర్మపురి అరవింద్ :**

నిజమే. నేను చెరుకు రైతులతో పాటు పసుపు రైతుల సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నాను. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం మాత్రమే అని చెప్పాలి. ఎందుకంటే దేశంలో మోదీ ప్రభుత్వం షుగర్ పరిశ్రమల కోసం ఎన్ఎస్‌డిఐఫ్ పేరుతో ప్రత్యేకమైన పాలసీ తీసుకు వచ్చింది. దీని కోసం రూ.9.05 వేల కోట్ల కేటాయించారు. దేశ వ్యాప్తంగా 66 షుగర్ ఫ్యాక్టరీలను తెరిచి లాభాలతో నడిపిస్తున్నారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినప్పటికి బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీంతో షుగర్ ఫ్యాక్టరీల సమస్య బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పెండింగ్‌లో ఉంది. మరోపక్క కెసిఆర్, కవిత కలిసి షుగర్ ఫ్యాక్టరీ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసారు. ఎన్‌సిఎల్‌టీకి సైతం తప్పుడు సమాచారం ఇచ్చారు. దీంతో ఫ్యాక్టరీపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయింది.

**ప్ర. ప్ర. :**

నిజామాబాద్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ సారంగపూర్ సంగతి ఏమిటీ.? ఆ రైతులు తమరికి కూడా మొర పెట్టుకున్నారు.?

**ధర్మపురి అరవింద్ :**

అవును. కానీ ఇది కూడా రైతులు, ప్రభుత్వం చేతిలో ఉంది. ఇలాంటి ఫ్యాక్టరీలు మహారాష్ట్రలో ఎక్కువగా ఉన్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా కో ఆపరేటివ్ శాఖను ఏర్పాటు చేసింది. అమీత్‌షా మంత్రిగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపితే ఫ్యాక్టరీ తెరిచేందుకు అవకాశాలు ఉన్నాయి.

**ప్ర.ప్ర. :**

కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించేందుకు శాసన సభ కమిటీ వేసింది కదా. దీనివల్ల షుగర్ ఫ్యాక్టరీలు తెరవబడతాయి కదా.?

**ధర్మపురి అరవింద్ :**

మీరొక విషయాన్ని గమినించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలకే ఖజానా లేదు. వాటిని ఎలా అమలు చేయాలనే ఆలోచనలోనే తలమునకలు అవుతున్నారు. ఇక షుగర్ ఫ్యాక్టరీల విషయానికి వస్తే ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి. లేదా కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని తెరిపిస్తారా.? లేక కేంద్రం నిధులు తెచ్చి ఉచిత పథకాలను అమలు చేసేందుకు వాడుకుంటారా చూడాలి. ఇక కమిటీ వేసి కాలయాపన చేయడం తప్పా మరొక అవకాశం అయితే లేదు. చూద్దాం చివరకు ఏం చేస్తారో మరి.

**ప్ర.ప్ర. :**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మోదీని పెద్దన్నగా అభివర్ణించి, గుజరాత్ తరహాలో అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. దీని పరిణామం ఏమిటీ.?

**ధర్మపురి అరవింద్ :**

నిజంగా మంచి పరిణామమే. రాష్ట్రం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని కోరడంలో తప్పులేదు. కానీ గుజరాత్ మోడల్ కావడం వెనుక ఎన్నో సంవత్సరాల ప్రణాళిక, కృషి, నిబద్ధత, నియమాలు ఉన్నాయి. అవన్ని ఇక్కడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎందుకంటే అవినీతి, ధ్వంద్వనీతి ఎక్కువగా ఉంది. మోదీ తరహాలో నిజాయితీగా పని చేయాలి. కాంగ్రెస్ పార్టీ అంటే మొదటి నుంచి అవినీతి ఆరోపణలు, స్కామ్‌లతో సరిపోతుంది.

**ప్ర.ప్ర. :**

మోదీ సహాకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలా ఉంటుంది అనుకుంటున్నారు.

**ధర్మపురి అరవింద్ :**

పక్కా ప్రణాళికతో పని చేస్తే తప్పకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతాయి. కానీ ఉచిత పథకాల పేరుతో కేంద్రం నిధులను దారి మళ్లిస్తే ఇబ్బందులు తలెత్తుతాయి. ఉదాహరణకు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చైల్డ్ విద్య కోసం ప్రతి సంవత్సరం జూన్ మాసంలో స్వయంగా మూడు రోజుల పాటు మోదీ గ్రామాలకు వెళ్లి పిల్లలను పాఠశాలలో చేర్పించే వారు. దీంతో అధికారులు కూడా ఖచ్చితంగా ఇలాగే పని చేసేవారు. ఇలా 19వ స్థానంలో ఉన్న గుజరాత్ 2వ స్థానానికి వచ్చింది. అభివృద్ధి చేయడం అంటే ఇది. ఇక ఉచితాల సంగతి అంటే మోదీ ప్రభుత్వం ఉచిత పథకాలకు వ్యతిరేకం కాదు. ఆవాస్ యోజన, అయుష్మాన్ భారత్ తదితర పథకాలకు ఉచితంగా సహకారం అందిస్తుంది. అభివృద్ధి, సహకారం అంటే ఆర్థిక వ్యవస్థను పతనం చేయకుండా అభివృద్ధి వైపునకు నడిపించాలి. అలాంటి అప్పుల పాల్కెన తెలంగాణలో కాంగ్రెస్‌కు ఆరు గ్యారంటీలను అమలు చేయడమే సవాల్‌గా మారింది. ఇలాంటి హామిలను ప్రజలకు ఇవ్వడం అంటే మోసం చేయడమే కదా.

**ప్ర.ప్ర. :**

బిజెపి, బిఆర్ఎస్ రహస్య దోస్తులు అని కాంగ్రెస్... బిజెపి, కాంగ్రెస్ లు ఒకటే అని బిఆర్ఎస్ అంటుంది. దీనికి మీ సమాధానం.?

**ధర్మపురి అరవింద్ :**

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రెండు దరిద్రాలే. వాటి గురించి నేను మాట్లాడను. రెండు అవినీతి ఆరోపణలకు పుట్టినిల్లులు. బిఆర్ఎస్ హయాంలో పరిశ్రమలు ఏం వచ్చాయో చెప్పమనండీ. ఏదన్నా అంటే అమెజాన్ గురించి అంటారు. కానీ గుజరాత్‌లో ఇప్పుడు 120 దేశాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయి. సింగిల్ విండోలో ఒక్కటే రోజులో అన్ని రకాల అనుమతులు వస్తాయి. ఇక్కడ ఏద్కెనా పరిశ్రమ పెట్టాలంటే కెసిఆర్ నుంచి కవిత వరకు అక్కడి నుంచి మండల స్థాయి ఎంపిపి, జడ్పీటీసీ వరకు పర్సెంటేజీలు ఇవ్వాలి. ఇక ఎక్కడ అభివృద్ధి సాధ్యం అవుతుంది. గుజరాత్ మోడల్ అంటే రేవంత్‌రెడ్డి ఎలా పని చేయాలి. ఎంత నిజాయితీగా ఉండాలో అర్థం చేసుకోండి.

**ప్ర. ప్ర. :**

గత ప్రభుత్వంలో ధరణిపై మీ అభిప్రాయం.? ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న మార్పులపై మీరు ఎలాంటి కామెంట్ చేస్తారు.?

**ధర్మపురి అరవింద్ :**

ధరణీ అనేది సీఎం కెసిఆర్ నుంచి గ్రామంలో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్త వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు తెచ్చినదే ధరణి. దీని వల్ల ప్రతి రైతు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ సంగతి అంటే ఇంక క్లారిటీ లేదు. ధరణీని మార్చి ఎలాంటి పాలసీ తీసుకు వస్తారో చూడాలి. కానీ దీంట్లో ఖచ్చితమైన పారదర్శకత, విదివిధానాలు ఉండాలి.

**ప్ర. ప్ర. :**

లిక్కర్ కేసులో కవితకు బిజెపి మద్దతు ఉండటం వల్లే కేసు పురోగతిలో జాప్యం జరుగుతుందని, దీని వల్ల గత ఎన్నికల్లో తెలంగాణలో బిజెపికి నష్టం జరిగిందనే వాదనలు ఉన్నాయి. దీనికి మీ సమాధానం.?

**ధర్మపురి అరవింద్ :**

ముమ్మాటికీ ఇది అబద్ధం. సిబిఐ, ఈడీ బిజెపికి లేదా మోదీకి అనుబంధ సంస్థలు కాదు. కేజ్రీవాల్‌కు ఎనిమిది సార్లు నోటీసులు ఇచ్చిన వెళ్లలేదు. కానీ తోమ్మిదోసారి వెళ్లక తప్పలేదు. కేజ్రీవాల్ బిజెపికేమి దోస్తీ కాదు కదా. కవిత సంగతి అంతే. సిబిఐ నిబంధనాల మేరకు పని చేసుకుంటుపోతుంది. ఈ వ్యవహారం తెలంగాణ ఎన్నికల్లో ప్రభావం చూపిందనేది కూడా సరైంది కాదు. ఎందుకంటే నాలుగు నుంచి బిజెపి ఎనిమిది స్థానాలను గెలుచుకుంది. ఇది మీరు అర్థం చేసుకోవాలి.

**ప్ర.ప్ర. :**

లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మేనిఫేస్టో ఎప్పుడు విడుదల చేస్తారు. నిజామాబాద్ పార్లమెంట్ విషయంలో మేనిఫేస్టోలో ఎలాంటి అంశాలు ఉంటాయి?

**ధర్మపురి అరవింద్ :**

మీకు ముందే చెప్పాను. నియ్యతే నా మేనిఫేస్టో. నియ్యతుగా పని చేసి ప్రజలకు సేవ చేస్తాను. పార్టీ మ్యానిఫేస్టో ఎన్నికలకు వారం రోజులు లేదా అయిదు రోజుల ముందు విడుదల అవుతుంది.

**ప్ర. ప్ర. :**

నిజామాబాద్ ఎంపి అరవింద్ అంటే డ్కెనమిక్ అనే పేరుంది. కానీ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండరనే ఆరోపణ కూడా ఉంది కదా.?

**ధర్మపురి అరవింద్ :**




ప్రశ్న మంచిందే. మీరు బాగా ఆడిగారు. కానీ ఒక ఎంపి సంవత్సర కాలంలో ఏడు నుంచి ఎనిమిది నెలల పాటు ఢీల్లీలో అందుబాటులో ఉండాలి. అలా ఉంటేనే మనం అక్కడ పనులు చేయగలుగుతాం. అలా చేయడం వల్ల అభివృద్ధి సాధ్యం అవుతుంది. అలాగే నేను కేంద్ర కామర్స్ స్టాండింగ్ కమిటీ, జనరల్ కమిటీలో సభ్యునిగా ఉన్నాను. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో తిరగాల్సి ఉంటుంది. దీంతో సామాన్య ప్రజలతో కొంత గ్యాప్ వచ్చింది. కానీ సమయం దొరికిన ప్రతిసారి పార్లమెంట్ పరిధిలో అందరికి అందుబాటులో ఉన్నాను.

**ప్ర. ప్ర. :**

మీ తండ్రి ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి కావాల్సిన నాయకుడు... చివరి వరకు వెళ్లి భంగపడ్డారు. కానీ ధర్మపురి అరవింద్ వచ్చే సాదారణ ఎన్నికల నాటికి సిఎం రేసులో ఉంటారనే ప్రచారం ఉంది.?

**ధర్మపురి అరవింద్ :**

నేను మా తండ్రిని కాదనే బిజెపిలో చేరాను. అప్పటికి డి.శ్రీనివాస్ బిఆర్ఎస్‌లో ఉన్నారు. అయన కాంగ్రెస్‌లో ఏం చేసారూ, పార్టీకి కోసం ఎలా ఉన్నారు అనేది అందరికి తెలిసిందే. నేను మోదీ నాయకత్వంలోని సైన్యంలో పని చేస్తాను. అయన సూచనల మేరకు పని చేస్తాను. నేను ఎక్కడ అయితే పని చేయగలుగుతానో వాళ్లకు తెలుసు. వాళ్ల సూచనల మేరకు మాత్రమే పని చేస్తాను. కానీ సీఎం కావాలనో, ఇంకోకటి కావాలనో అనేది నా చేతిలో లేని పని. నా పని మోదీ గారి నాయకత్వంలో పని చేయడం మాత్రమే. ఇక నేను బిజెపిలో చేరే నాటికి పార్టీ పరిస్థితి ఎలా ఉందో మీకు తెలుసు. ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఎదిగిన తండ్రిని చూసో, అవకాశం ఉన్న పార్టీలో చేరలేదు.



మోదీ నాయకత్వం మాత్రమే కోరుకోని బిజెపిలో చేరాను.

**ప్ర. ప్ర. :**

పసుపు బోర్డు నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తారా.? రాష్ట్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఎక్కడ, ఎప్పుడు ఏర్పాటు చేస్తారో చెప్పాలని కేంద్రానికి లేఖ రాసింది. దీనిని మీరు ఎలా తీసుకుంటారు.?

**ధర్మపురి అరవింద్ :**

పసుపు బోర్డు ప్రక్రియ కొనసాగుతుంది. ఖచ్చితంగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేస్తారు. కానీ అదోక పాలసీ, అన్ని విధాలుగా ఏర్పాటు చేయాలంటే అందుకు ఇంకా కొంత సమయం పడుతుంది. ఇప్పటికే స్పైసెస్ బోర్డుతో ఎన్నో పనులు చేసుకుంటున్నాం. పసుపు ధర గతంలో ఎలా ఉంది. ఇప్పుడు ఎంత వస్తుందో మీకు తెలుసు కదా. రూ.200ల కోట్లతో పసుపు రిసర్చు సెంటర్ ఏర్పాటు అవుతుంది. మహారాష్ట్రలో ఎకరం పసుపు పండించేందుకు రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు ఖర్చు అవుతుంటే నిజామాబాద్‌లో మాత్రం రూ.1.20 లక్షల నుంచి రూ.1.30 లక్షలు ఖర్చు అవుతుంది. ముఖ్యంగా సేంద్రీయ ఎరువుల వాడకం ఎక్కువగా ఉంది. దీని కోసం ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆయా అనుబంధ శాఖలను అనుసంధానం చేయడంలో విఫలం అయ్యారు. బోర్డు వస్తే ఈ సమస్యలేవి ఉండవు.

**ప్ర. ప్ర. :**

చెక్‌డ్యాంలు, రోడ్ల నిర్మాణంలో రూ.150 కోట్లకు పైగా అవినీతి జరిగిందని, వాటిని వెలికి తీస్తామని చెప్పారు. ఆ స్కాం ఏమైంది.?

**ధర్మపురి అరవింద్ :**

అవును జరిగింది. అది నేనే చెప్పాను. దీనికి మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రధాన కారణం. నేను ఆరోపణ చేస్తే అయన నా తల్లిదండ్రులను తిట్టారు. దీనిపై నేను నీతి అయోగ్‌లో ఫిర్యాదు చేసాను. అదికారులు ఏం చేస్తారో చూద్దాం.

**ప్ర. ప్ర. :**

నిజామాబాద్ మోడల్ రైల్వే స్టేషన్ పనుల సంగతి ఏమిటీ.? నిజామాబాద్ నుంచి మనోహరబాద్ వరకు డబుల్ ల్కెన్ పనులు ఎప్పటి వరకు మొదలు అవుతాయి.?

**ధర్మపురి అరవింద్ :**

గత సంవత్సరమే నిజామాబాద్ మోడల్ రైల్వే స్టేషన్ పనులకు టెండర్లు పూర్తి అయ్యాయి. అయితే ఇక్కడ ఉన్న గూడ్స్ జంక్షన్‌ను జానకంపేట్ కు మార్పు చేస్తే ఇక్కడ జంక్షన్ పనులు వేగవంతం అవుతాయి. లేటెస్టు మోడల్ రైల్వే స్టేషన్ అవుతుంది. బోధన్ నుంచి బీదర్, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్, కర్నూల్ నుంచి మహారాష్ట్ర లింకు ల్కెన్లు ఉన్నాయి. ఇవి పూర్తి అయి నిజామాబాద్‌కు లింకు వస్తే ఇక్కడి నుంచి మనోహరబాద్ లింకు పనులు మొదలు అవుతాయి.



# పసుపు ధరలు మరింత పైపైకి

**సాంగ్లీ మార్కెట్లో అంక్సాపూర్ రైతుకు 18,900 పలికిన ధర**

**కేంద్రం ఎగుమతుల పెంపు, దిగుమతుల తగ్గింపులే కారణమంటున్న అధికారులు, వ్యాపారస్తులు**

**గత ఐదేళ్లలో దేశంలో లక్షన్నర ఎకరాలకు పైగా పెరిగిన సాగు విస్తీర్ణం**

**ధర ఇరవై వేలు దాటించి, తమ రికార్డులు తామే తిరగరాస్తామంటున్న ఎంపీ అర్వింద్**



నిజామాబాద్, ప్రజా జ్యోతి,
పసుపు రైతుల మొహాల్లో ఇప్పుడిప్పుడే ఆనందం కనబడుతుంది. అప్పుడప్పుడో 2011లో పదహారు వేలు దాటిన పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టింది . గత వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలు కు రికార్డు స్థాయిలో 17011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన పోడోళ్ళ రాజు రైతుకు సాంగ్లీ మార్కెట్లో 17,503 ధర పలకగా, నిన్న అదే గ్రామానికి చెందిన పాశపు మహేష్ అనే రైతుకు అదే మార్కెట్లో 18,900 ధర పలకడం విశేషం.
గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ సమావేశంలో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్ లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డు కు సంబంధించి గెజిట్ కూడా విడుదలవడం తెలిసిందే. ఈ ప్రకటన తో పసుపు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే ఒక్కసారిగా పెరిగాయి. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా పెరిగింది. 2018-19 లో 6,46,947 ఎకరాలు సాగు కాగా, 2022-23 లో 8,04,259 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఐదేళ్లలో 1,57,312 ఎకరాల పెరిగినప్పటికీ పసుపు ధరలు మాత్రం అమాంతంగా పెరుగుతున్నాయి. గత పది సంవత్సరాల నుండి పసుపు ధరలు హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ కనీసం 6-7 వేలు ధర మించలేదు. కానీ గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవా త్మక మార్పుల కారణంగా పసుపు ధరలు పెరుగుతు న్నాయని అధికారులు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2018-19 లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 2022-23 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహి స్తూనే, పసుపు దిగుమతులను క్రమ క్రమంగా తగ్గించింది. 2018-19 లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా , 2022-23 నాటికి దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది. ప్రస్తుత ధరలపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ స్పందిస్తూ, మునుపెన్నడూ లేనటువంటి విధంగా పసుపు ధరలు మార్కెట్లో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాలు పసుపు ధరను 20,000 కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు.
వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేయడం, ఎగుమతులను పెంచి, దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైసెస్ బోర్డు తో పని చేయించడం తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా 20,000 పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తా మన్నారు. గతంలో పని చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పసుపు రైతులను నట్టేట ముంచా యని, సేంద్రీయ ఎరువుల ధరలు, కూలీఖర్చులు మహారాష్ట్రతో పోల్చుకుంటే మూడింతలు ఉండడం , యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేక, వేలాదిమంది యువ రైతులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడం తదితర కారణాల వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని కానీ దేశీయంగా మాత్రం సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు

## మోడీని ఓడించాలంటు ఓబీసీ ఎస్సీ ఆదివాసుల తీర్మానం



**నిజామాబాద్, ప్రజా జ్యోతి**
ఇండియన్ సోషల్ మనిషిమూవ్మెంట్ (ఐఎస్ఎం) 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని అంతర్జాతీయ మహిళ దినోత్సవం శనివారం రాయ్ ఘడ్ జిల్లా పన్వెల్ లోగల అంబేడ్కర్ భవనంలో జర్పారు. ప్రముఖ ఆథితిగా ఆర్థికవేత్త విశ్వాస్ ఉట్గి, నీహారిక సదాఫులే, ఏపిఐ ఇన్స్పెక్టర్ సచిన్ పవార్, కవి దినేష్ కొల్లం, రమాతాయి ఆహిరే, వసంత్ మోహితే, నరేష్ పరదేశి తదితర్లు మాట్లాడారు. ఈ సందర్బంగా ఐఎస్ఎం జాతీయ అధ్యక్షురాలు సవితా సొనవనే గత 17ఏండ్ల నుంచి సాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ, విద్యను జాతీయకర్ణ చేయాలని చేపట్టిన కార్యక్రమాల రిపోర్ట్ ఇచ్చారు. ఈ మేరకు ఐఎస్ఎం ఫౌండర్ నేత ఆనందా ఓవాల్ మాట్లాడుతూ బ్రిటిష్ దోపిడి పాలనను తర్మినట్లు ప్రస్తుతం మన భారతీయులపై రాజ్యమెలుతున్న మోడీ షా అంబానీ అడానిల పాలనకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పారద్రోలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ పాలన అంతమే రాజ్యాంగ మరియు ప్రజాస్వామ్య రక్షణ అంటూ ఐలాన్ చేశారు. గాయకులు భీంరత్న మాలజీ సావిత్రిమాయి పూలే పై అద్భుతమైన పాటలు వినిపించారు. చివరిలో బీసీ ఎస్సీ అదివాసులందరు ప్రజల జీవితాల్ని అస్తవ్యస్తంగా మార్చుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఒడించాలంటు సమిష్టిగా తీర్మానం చేశారు. సభకు రాజేష్ నిఖం వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఐఎస్ఎం మహారాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ కదం వందన సమర్పణ చేశారు. అంతంలో ఆదివాసీ గ్రూప్ డ్యాన్స్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చి సత్కరించారు.

## బడా భీంగల్ లో భారీ చోరి

**మార్చి 10 భీమ్ గల్ (ప్రజాజ్యోతి)**
భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడా భీంగల్ గ్రామము లో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు రెండు ఇళ్ళలో చోరికి పాల్పడి 15 తులాల బంగారం , కొంత నగదును దోచుకెల్లినట్లు ఆదివారం భీమ్ గల్ ఎస్సై హరి బాబూ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బడా భీమ్ గల్ గ్రామంలో ప్రధాన కూడలిలో గల రెండు తాళాలు వేసిన ఇళ్ళలో తాళాలను పగలగొట్టి ఇంట్లో చొరబడి ఇంట్లో వస్తువులను చిందర వందర చేసి బీర్వాల్లో గల బంగారాన్ని నగదును దోచుకెళ్లారు.జంగం రాజేశ్వరి ఇంట్లో 8 తులాల బంగారాన్ని కొంత నగదు,జంగం రాజేశ్వర్ ఇంట్లో 7 తులాల బంగారాన్ని కొంత నగదును దోచుకెళ్ళినట్లు ఆయన తెలిపారు.బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి యువకుడి మృతి

మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 10
ఆలూరు మండలం రాంచంద్ర పల్లి గ్రామానికీ చెందిన మగ్గిడి నవీన్(30)గ్రామ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది.మృతుడు శనివారం చేపల వేటకు వెళ్లగా తిరిగి ఇంటికి రాకపోవడంతో వెళ్లి చూడగా తెప్ప నీటిపై తెలీ ఉండడంతో ఆదివారం చెరువులో శవమై కనిపించాడు.స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతుని తల్లి మగ్గిడి పోసాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ గంగాధర్ తెలిపారు.

## జాతీయ పునర్నిర్మాణమే సంఘ శాఖ లక్ష్యం

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్, ప్రజా జ్యోతి,**
దుబ్బ మండలం గిరిరాజా కళాశాల మైదానంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాఖ సంఘామంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు పాల్గొనడం జరిగింది, శాఖ అనంతరం ధన్ పాల్ గారు మాట్లాడుతు ఆర్ ఎస్ ఎస్ స్థాపించి 98 ఏళ్ళు పూర్తి చేసుకుందని మొదట ఒక శాఖతో ప్రారంభమై నేడు 75 వేలకు పైగ శాఖలను నడుపుతు వ్యక్తి నిర్మాణమే లక్ష్యంగా తద్వారా జాతీయ పునరనిర్మాణం సాధించవచ్చని, ఆర్ ఎస్ ఎస్ నిర్విరమంగా పనిచేస్తుందని అన్నారు,జాతీయత భావాలు పెంపొందించడంలో, దేశభక్తులుగా తీర్చిదిద్దాడంలో, కలియుగంలొ ధర్మాన్ని రక్షించే ధర్మారక్షకులుగా తయారుచేయడంలో ఆర్ ఎస్ ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని వారు అన్నారు, ఆర్ ఎస్ ఎస్ వివిధ క్షేత్రల రూపాలలో విద్యార్థి దశలో ఏబీవీపీ గా హిందూ పరిరక్షణలో విశ్వహిందూ పరిషత్ గా, కులవ్యవస్థ నిర్ములనలో సమరసత వేదికగా, ఇలా 40 వివిధ క్షేత్రల ద్వారా సమాజాన్ని నిర్మాణం కోసం,అన్ని రంగాలలో జాతీయ పునర్నిర్మానము కోసం, వ్యక్తి లొ మంచి గుణాలు,అలవాట్లు పెంపొందించే లక్ష్యంతో ఆర్ ఎస్ పని చేస్తుందని, అన్నారు శతబ్ది ఉత్సవాలు దృష్టిలో పెట్టుకొని స్వయం సేవకులందరు మరింత ఎక్కువ సమయం ఇచ్చి పనిచేయాలన్న సంఘ్ పిలుపుతో లక్ష శాఖలే లక్ష్యంగా పెట్టుకున్న వారి సంకల్పం నెరవేరాలని కోరుకుంటు, చిన్నప్పటినుండే పిల్లలో దేశ భక్తి, జాతీయత భావాలు పెంపొందించాలంటే తల్లి తండ్రులు తప్పకుండ తమ పిల్లలను సంఘ్ శాఖకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, నాగోల్ల లక్ష్మీనారాయణ గారు, కార్పొరేటర్స్, పంచ రెడ్డి ప్రవళిక శ్రీధర్,, ఇల్లెందుల మమత ప్రభాకర్, మరియు బిజెపి నాయకులు, శివ నూరి భాస్కర్, హరీష్ రెడ్డి, మఠం పవన్, బట్టి గిరి ఆనంద్, చింతకాయ రాజేందర్, పవన్ ముందాడ, పుట్టా వీరేందర్,బట్టు వెంకటేష్ , బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.



## అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక అశోక లేలాండ్ పట్టివేత.

కోటగిరి, మార్చ్ 10, ప్రజాజ్యోతి,
పోతంగల్ మండలంలోని హెగ్డలి గ్రామం వద్ద ఆదివారం ఉదయం 0300 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు హైగ్డలి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్టుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని రెవెన్యూ సిబ్బంది ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునాము.



# పెద్దన్న ఎటువైపు..?

(మొదటిపేజీ తరువాయి..)
సామాజిక వర్గం పేరుతో బురడి కొట్టించే పనిలో పడ్డారు.

### అసలేం జరుగుతోంది...

నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ బైపాస్ రోడ్డులో పాంగ్ర (బి), బర్ధీపూర్ శివారులో గల 16.20 ఎకరాల భూమిలో వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్ వ్యవహారం కొత్త మలుపులు తిరుగుతోంది. ఈ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆశ్రయించగా విచారణ జరుగుతోంది. ఈ విచారణను అడ్డుకునేందుకు రూ.60 కోట్ల విలువ చేసే భూమిపై కన్నేసిన ఫైనాన్షియర్లు అధికార పార్టీ నేతలను ప్రసన్న చేసుకునే పనిలో పడ్డారు. ఈ అవినీతి వ్యవహారంలో టిజీవో సంఘం కీలక నేత తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. ఆ ఫైనాన్షియర్ల ముఠా మేస్త్రీతో వ్యాపార భాగస్వామి అయిన ఆ అధికారి, జిల్లాకు పెద్దన్నగా ఉన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో విచారణ నిలిపి వేయించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరోవైపు అనతి కాలంలోనే రియల్ వ్యాపారంలో రింగ్ మాస్టర్ గా పేరుగాంచిన మరో బడా వ్యాపారి బాధితుల మధ్య చీలిక తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. విభజించు... పాలించు... అనే బ్రిటిష్ విధానాన్ని ఒంట పట్టించుకున్న ఆయన, బాధితులను రెండు వర్గాలుగా చీల్చి తమకు అనుకూలంగా మలుచుకునేందుకు స్కెచ్ వేశారు.

### కొత్త అవతారమెత్తిన వడ్డీ వ్యాపారులు

జిల్లాలో అనేక మంది డబ్బులు అద్దెకిచ్చే వ్యాపారులుగా రూపం మార్చారు. గతంలో అప్పు తీసుకునే వారి ఆస్తులను మార్ట్గేజ్ చేసుకొని డబ్బులు అద్దెకు ఇచ్చేవారు. ఇటీవల ఈ వ్యాపారం కాస్తా ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది. అర కోటికి పైగా అప్పు ఇస్తే కోటికి పైగా విలువ చేసే ఆస్తులను సెక్యూరిటీ పేరుతో సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ఒప్పందం ప్రకారం అసలు, వడ్డీ చెల్లించడంలో కొంచెం ఆలస్యమైనా ఆ ఆస్తులను ఇతరులకు విక్రయిస్తూ ఆపదలో ఉన్నవారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో అనేకంగా జరుగుతున్నాయి. నిజామాబాద్, ఆర్మూర్, పెర్కిట్, అంకాపూర్,మామిడి పల్లి,వర్ని, బాన్స్ వాడ తదితర ప్రాంతాల్లో ఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఆర్థిక ఆపదలో ఉన్న వారి బలహీనతలను సొమ్ము చేసుకొంటూ ఇల్లు గుల్ల చేస్తున్నారు. ఈ కోవాకు చెందిన ఫైనాన్సియర్స్ మాధవ నగర్ బైపాస్ రోడ్ లో విలువైన భూమిని కాజేసెందుకు చక్రం తిప్పుతున్నారు. అనధికారికంగా వడ్డీ వ్యాపారం చేయడమే గాక అమాయకుల కుటుంబాలను కూల దోస్తున్నారు.

### తప్పెవరిది..?

పట్టేధారుల నుంచి ఈ భూమిని కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకున్న జే జే డెవలపర్స్ 2020 సం.లో సుమారు 70 మంది అమాయకులకు ప్లాట్లు విక్రయించి రూ .10 కోట్ల వసూలు చేసారు. ఈ మేరకు వారు కొనుగోలుదారులకు అగ్రిమెంట్లు చేసి ఇచ్చారు. ఆ తర్వాత పట్టేదారులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాల్సి ఉండగా, పేరుమోసిన ఫైనాన్సియర్స్ నుంచి 2022 సం.లో రూ .14 కోట్లు వడ్డీకి తీసుకున్నారు. ఆ సమయంలో తెలివిగా ఆలోచన చేసిన బడా ఫైనాన్షియర్స్, డెవలపర్స్ తో పరస్పర ఒప్పంద పత్రం రాసుకొని వారి సమ్మతి మేరకు నేరుగా పట్టేధారుల నుంచి నలుగురి పేరిట మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలతో పోలిస్తే న్యాయస్థానంలో అగ్రిమెంట్లు చెల్లవనే చట్టంలోని లొసుగులను తమకు అనుకూలంగా మలచుకొని పథకం ప్రకారం రూ.60 కోట్ల విలువ చేసే భూమికి ఎసరు పెట్టారు. ఇలా ఫైనాన్సియర్స్ కంటే ముందుగా రూ.10 కోట్లు చెల్లించిన అమాయకులను భూమి వద్దకు రానివ్వకుండా దౌర్జన్యానికి పాల్పడడంతో భాదితులు దిక్కు తోచని పరిస్థితిలో పడ్డారు. మార్కెట్లో ప్లాట్లు, ఇండ్ల కొనుగోలుకు సంబంధించిన రియల్ వ్యాపారంలో అగ్రిమెంట్లు చేసుకోవడం సర్వ సాధారణం. అమ్మకందారులు, కొనుగోలుదారుల పరస్పర ఒప్పందం మేరకు వాయిదాల పద్ధతిలో డబ్బులు చెల్లిస్తూ, పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాక రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు చెల్లించినా డెవలపర్స్ రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. వారి జుట్టును చేతిలో పట్టుకున్న ఫైనాన్సియర్స్ ఈ భూమిని చేజిక్కించు కునేందుకు పతకం పన్నారు. మరీ ఈ భూ బాగోతంలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పో అధికార పార్టీ కీలక నేతలు గుర్తెరగాల్సి ఉంధి. లేదంటే అక్రమార్కులకు వంతపాట పాడితే అవినీతిపరులుగా జనం ముందు తల వంచాల్సి వస్తుందని చెప్పుకోక తప్పదు.

### నిరసనల వైపు అడుగులు...

ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారిన ఈ రూ.60 కోట్ల విలువ చేసే భూమిలో ప్లాట్లు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోయిన బాధితులు శాంతియుత మార్గంలో దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు. డెవలపర్స్ కు అప్పు ఇచ్చి భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్న ఫైనాన్షియర్ల ఇళ్ళ ముందు కుటుంబ సభ్యులందరితో కలిసి బైఠాయించి మౌన పోరాటం చేయాలనే యోచనలో ఉన్నారు. డెవలపర్స్ చేసిన తప్పిదంతో తాము ఆర్థికంగా నష్టపోవడమే గాక తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేసే వరకు ఈ నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. అవసరమైతే ఇతర ప్రజా సంఘాల మద్దతు కూడగట్టాలని నిర్ణయించుకున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి బోధన్ ఏసిపి శ్రీనివాస్ రావు



**బోధన్,,, మార్చి 10 ( ప్రజా జ్యోతి )**
చదువులో ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బోధన్ ఏసిపి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బోధన్ లోని మాతృశ్రీ హైస్కూల్ ఫేర్వెల్ డేసెలబ్రేషన్స్ కు హాజరై ప్రసంగించారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ చదువుకోవాలన్నారు. ఇష్టపడుతూ కష్టపడి చదువుతూ సమాజం పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని ఎంఈఓ నాగనాథ్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ వయసులో కష్టపడి చదువుకుంటే భవిష్యత్తు అంతా సుఖమయంగా ఉంటుందని విద్యావికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాసరావు పేర్కొన్నారు విద్యార్థులు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి. మాతృశ్రీ హైస్కూల్ కరస్పాండెంట్ దిగంబర్ రావుతోపాటు అధ్యాపకబృందం విద్యార్థిని, విద్యార్థులుపాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు నిదర్శనం సావిత్రిబాయి పూలె

**సిరికొండ, మార్చ్ 10 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మహిళా సాధికారతకు చక్కని నిదర్శనం సావిత్రిబాయి పూలె అని, సమాజంలో ఉన్న లింగ వివక్షతని రూపుమాపడానికి, మహిళల విద్యా వ్యాప్తి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి, ఆమే సహనం సంకల్పం, ఆదర్శం కావాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు. మహిళల విద్యాభివృద్ధి, హక్కులు మరియు సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన తొలి మహిళా ఉద్యమ కారిణి, భారతదేశ మొదటి ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త, క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి ని సత్యశోధక్ పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వించననైనది. మొదటగా ఆర్.నర్సయ్య సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలనలంకరించి నివాలులు అర్పించనైనది ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను ప్రశ్నించి ప్రజలలో చైతన్యం కొరకు తన భర్త జ్యోతిరావు పూలే అందించిన తోడ్పాటుతో ఉద్యమించిన తొలి మహిళా ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే జీవితం శ్లాఘనీయమన్నారు. సమాజంలో అగ్ర వర్ణ జాతులు అవహేళన, అవమానాలకు ఏ మాత్రం చలించకుండా అనుకున్న లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమించి తన వ్యక్తిగత జీవితంను సైతం త్యాగం చేసిన అమ్మ సావిత్రి బాయి పూలే చరిత్రలో చిరస్మరణీయులు అన్నారు. ఆధునిక కాలంలో అనూహ్య పరిణామాలతో ఉన్న ఈ సమాజంలో మహిళలు చైతన్యవంతంగా ఉండి కుటుంబ, సమాజ స్థితి గతుల నిర్మాణంలో ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రాజు మరియు విద్యార్థులు పాల్గొననైనది.



## రాజకీయ లబ్ధి కోసమే ఎం పి అరవింద్ బంజారుల పై కపట ప్రేమ

(మొదటిపేజీ తరువాయి..)
చెప్పిన విధంగా ఆదివాసీ కార్పొరేషన్,గిరిజన కార్పొరేషన్, ఎరుకల కార్పొరేషన్ తీసుకువస్తుందని,అదేవిధంగా అసైన్డ్ భూములకు మరియు పోడు భూములకు పట్టాలు ఇస్తామని తెలిపారు. ఆదివాసీ, గిరిజన సోదరులు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన నిలుస్తారనే భయంతో ఎంపీ అరవింద్ రామ్ రావు మహారాజ్ విగ్రహాలు పంపిణీ చేశారని,నిజంగా అరవింద్ కు గిరిజనుల పట్ల ప్రేమ వుంటే కేంద్రంతో మాట్లాడి ప్రతి తండాలో రామ్ రావు మహారాజ్ గుడిలు కట్టించాలని డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల్లో మా బంజారాల గురువైన రామ్ రావు మహారాజ్ యొక్క ఆశీర్వాదం తీసుకొని ఎన్నికల్లో గెలిచిన అరవింద్ గురువు గారికి మాట ఇచ్చిన విధంగా గిరిజనుల అభివృద్ధికి కానీ,గిరిజనుల పక్షాన గారి ఏనాడూ నిలపడ లేదు, కేవలం బిజెపి తమ స్వార్థ రాజకీయల కోసమే రామ్ రావు మహారాజ్ యొక్క విగ్రహాలను వారి ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తామన్నారు యాదగిరి తెలిపారు. రాజకీయాల కోసం రామ్ రావు మహారాజ్ గారి పేరును వడుకోవడాన్ని గిరిజన ఆదివాసీ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నామని యాదగిరి అన్నారు. బిజెపి పార్టీ ఏనాడు బంజారాల అభివృద్ధి పట్ల గౌరవం చూపలేదని విమర్శించారు. ఎంపీ అరవింద్ ఐదేళ్ల తన అధికార హయాంలో పార్లమెంట్



నియోజకవర్గ పరిధిలో ఉన్న తండాలలో ఏమి అభివృద్ధి చేశారని ఆయన అరవిందుకు చిత్తశుద్ధి ఉంటే తండాలలో పూర్తి అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. శనివారం బిజెపి పార్టీ అరవింద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతు సేవాలాల్ రామ్ రాజ్ మహారాజ్ సమావేశంలో కేవలం తన రాజకీయ లబ్ధి కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేశారు తప్ప బంజారాల పట్ల ఎంపీకి ఎలాంటి గౌరవం లేదని విమర్శించారు. సంతు రామ్ రావు మహారాజ్ ధర్మం భక్తి పట్ల బంజారాలకు ఆదేశించారు తప్ప ఆ మార్గాన్ని ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా యాదగిరి తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా బంజారాలపట్ల నిర్లక్ష్యం వహించారని ఆయనకు పట్టిన గతే బిజెపికి ఎంపీ అరవింద్ కు పడుతుందని అన్నారు. అదేవిధంగా మా గిరిజనులకు ఆరాధ్య దైవం అయిన రామ్ రావు మహారాజ్ ను బిజెపి రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని,రామ్ రావు మహారాజ్ ను రాజకీయ రొంపిలోకి తీసుకరావద్దని విజ్ఞప్తి చేశారు. మా గిరిజనుల పట్ల ప్రేమ,మా అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మా దీర్ఘకాలిక డిమాండ్ అయిన యస్.టీ లకు ఉన్న రిజర్వేషన్స్ 10% నుండి 12% పెంచాలని ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ కు యాదగిరి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న యస్.సి,యస్.టి బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,యన్.ఐ.టి,ఐ.ఐ.టీ లాంటి ప్రతిష్టత్మక విద్య సంస్థలను నిజామాబాదు పార్లమెంట్ నియోజకవర్గం లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులను హైకోర్టు,సుప్రీం కోర్టులలో న్యాయమూర్తులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్రం గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడంలో విఫలమైన బిజెపి ప్రభుత్వం దాని వైపాల్యలను కప్పిపుచుకోవడానికి, గిరిజనులను ప్రక్కదోవ పట్టించడానికి రామ్ రావు మహారాజ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని,గిరిజనుల పట్ల దొంగ ప్రేమను నటిస్తున్న వాటిని గిరిజనులు నమ్మి మోసపోరని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి,తరచంద్ నాయక్,ప్రకాష్ నాయక్, రవి నాయక్, సుర్యనాయక్, వెంకట్రంనాయక్ ,శ్రీను, నరేందర్, మోతీలాల్ మరియు గిరిజన సోదరులు పాల్గొన్నారు.